# 3

# లేవీయకాండము: యాజకుల చేతి పుస్తకము

**చదువవలసిన అధ్యాయాలు:** 1–5, 8–14, 16, 17, 19, 22, 23, 25, 26.

**శీర్షిక**

"లేవీయకాండము" అంటే "లేవీయులకు సంబంధించినది" అని అర్థం. పన్నిద్దరు యాకోబు కుమారులలో, లేవీనుండి వచ్చినవారు లేవీయులు. లేవీ సంతతివారు "యాజక గోత్రికులయ్యారు." మొదటి ప్రధాన యాజకుడైన అహరోను లేవీయుడే. ఈ ప్రధాన యాజకత్వమనేది పెద్ద కుమారునినుండి పెద్ద కుమారునికి పరంపరగా సంక్రమిస్తుంది. అహరోను యొక్క యితర సంతతివారు యాజకులయ్యారు. తక్కిన లేవీయులందరును యాజకులకు సహాయపడేవారైయున్నారు. ప్రత్యక్షగుడారానికిని, తరువాత దేవాలయానికిని సంబంధించిన అనేక బాధ్యతలను లేవీయులు నిర్వహిస్తుండేవారు.

**పూర్వ చరిత్ర**

నిర్గమకాండము ముగిసిన తోడనే మోషే ఈ గ్రంథాన్ని వ్రాసినట్టున్నాడు. ఇది శాసనములతో కూడిన గ్రంథం; ఇందులో కొద్దిగా చారిత్రక సమాచారముంటుంది. అనేక చట్టాలు ఆరాధనకు సంబంధించినవై యాజకులచే జరిగింపబడవలసినవై ఉంటాయి.

ఇందులో కీలకమైన పదం "పరిశుద్ధమైన" (పరిశుద్ధుడు). ఇది ఈ గ్రంథంలో ఎనభై ఏడు సార్లు కన్పిస్తుంది. "పరిశుద్ధమైన" అంటే – ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు "పరిశుద్ధపరచబడిన," "ప్రత్యేకముగా ఉంచబడిన" అని అర్థం. దేవుడు ఇశ్రాయేలీయులతో యిలా అన్నాడు, "యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నావారై యుండునట్లు అన్యజనులలోనుండి మిమ్మును వేరుపరచితిని" (20:26; NASB).

**అవుట్‌లైన్**

I. పరిశుద్ధమైన బలులు.
   A. దహన బలి పూర్తిగా దహించివేయబడుటకు (1).
   B. ధాన్యపు అర్పణ (2).
   C. సమాధాన బలి (3).
   D. పాపపరిహారార్థ బలి తెలియక చేసిన పాపముల కొరకు (4).

E. దోషముల కొరకైన బలి (5).
F. ఈ బలులకు సంబంధించిన యాజకులు వారి కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలో (6, 7).

II. పరిశుద్ధమైన నాయకులు, భాగం 1.
A. అహరోనును అతని కుమారులను ప్రతిష్ఠించుట (8).
B. వారు తమ తొలి బలులను అర్పించుట (9).
C. నాదాబు అబీహులు అన్యాగ్నిని అర్పించుట (10).

III. పరిశుద్ధమైన ప్రజలు, భాగం 1.
A. పవిత్రములు, అపవిత్రములైన జంతువులు (11).
B. శిశుప్రసూతి అనంతరం తల్లిని పవిత్రపరచుట (12).
C. కుష్ఠరోగాన్ని గూర్చిన చట్టాలు (13, 14).
D. అపవిత్రమైన స్రావము (15).

IV. పరిశుద్ధ దినాలు, భాగం 1: పాప పరిహార సంబంధింత కార్యము (16, 17).

V. పరిశుద్ధ జనము, భాగము 2.
A. కనానీయుల హేయ కార్యములు (18).
B. దేవుని నైతిక ప్రమాణము (19).
C. తమ చుట్టునున్న జనములను వెంటాడవద్దని హెచ్చరిక (20)

VI. పరిశుద్ధ నాయకులు, భాగం 2: యాజకులను వేరుచేయాలి మరియు పవిత్ర జనులను (21, 22).

VII. పరిశుద్ధ దినములు, భాగం 2.
A. వారముల సబ్బాతు, సంవత్సర పండుగలు: పస్కా, ప్రథమ ఫలములు (పెంతెకొస్తు), బూరలు (23).
B. వారపు సన్నిధి రొట్టెలు తినడం; ఒక సంభవం (24).
C. ప్రత్యేక “దినములు”; సబ్బాతు సంవత్సరం, జుబిలీ సంవత్సరం (25).

VIII. పరిశుద్ధ జనము, భాగం 3, మరియు ముగింపు.
A. విధేయత, అవిధేయత – పర్యవసానములు (26).
B. చట్టాలు, వ్రతాలు (27).

**లేవీయకాండమునుండి పాఠాలు**

మనం లేవీయకాండము చదువునప్పుడు, పాత నిబంధనకు బదులు క్రొత్త నిబంధనలో నీవు ఉండడం సంతోషంగా ఉండలేదా? చట్టముల యొక్క చిక్కు "దాస్యమను కాడి క్రింద" ఉండం (గలతీయులకు 5:1).

ఈ చట్టాలన్నీ ముఖ్యమైనవి. ఎవరి ద్వారా మెస్సీయా రావాలో ఆ జనాంగాన్ని కాపాడి నడిపించడం ధర్మశాస్త్రం యొక్క ప్రాముఖ్యత. పాపము *భయంకరమైనదని* ప్రకటించింది; రక్తమే (మరణమే) పాపానికి ప్రాయశ్చిత్తం చేస్తుంది. క్రీస్తు సిలువ బలియాగము కొరకు ప్రతి బలియు మనుష్యులను స్థిరపరచియుంది.

దేవుడు తన ప్రజలను పరిశుద్ధ జనముగా ఉండాలని *యింకను* కోరుతున్నాడు. ఆయన తన పరిశుద్ధమైన ఉద్దేశాలకొరకు వేరుగా ఉండాలని కోరాడు (1 థెస్సలొనీకయులకు 3:13; 4:3నుండి.)!

చట్టముల సంఖ్యలో అతుక్కొనిపోయి, యితరులను ప్రేమించాలనే ఆజ్ఞను అలక్ష్యం చేయడం జరుగుతుంది. పాత నిబంధనలో యిది ప్రధానమైన రెండవ ఆజ్ఞ అని ప్రభువు అన్నాడు (లేవీయకాండము 19:18; మార్కు 12:31)!

---

## పాపము సంతోషాన్ని ఎలా నాశనం చేస్తుంది (లేవీయకాండము 10:1-11)

అహరోను జీవితంలో అది మహా ఉత్సాహకరమైన దినములలో ఒకటైయున్నట్టు చెప్పబడింది. కొన్ని నెలలకు ముందుగా, ఏ విధమైన నిరీక్షణలేని స్థితిని ఎదుర్కొంటూ, అహరోను బానిసగా ఉన్నాడు. అప్పుడు మోషే అతని వద్దకు వచ్చి "నాకు వక్తగా ఉండునట్లు యెహోవా నిన్ను నియమించాడు" అని చెప్పాడు. తన సహోదరునితో భుజాలు భుజాలు రుద్దుకొంటూ, దేవుడు తన ప్రజలను బానిసత్వంలోనుండి విడిపించడాన్ని అహరోను చూచాడు. తరువాత దేవుడు అతనిని ప్రధాన యాజకునిగా నియమించాడు. ప్రధాన యాజకుని హోదాలో, ఆ దినమున ఒక సంతోషకరమైన, అతిశయాస్పదమైన మనిషిగా అతడు నిలిచాడు. అతనితో కూడ అతని కుమారులు దేవునిచే ఏర్పరచబడిన యాజకులుగాను, తన జ్యేష్ఠ కుమారుడు తన తరువాత ప్రధాన యాజకుడుగాను చేయబడనున్నాడు. అతనితోపాటు అతని కుమారులు, దేవునిచే నియమించబడిన యాజకులు, వారిలో పెద్దవాడు తరువాత ప్రధాన యాజకుడగునట్టు నియమింపబడ్డాడు. మానవాతీతమైన అగ్నిని పంపి వారి తొలి జనులను దేవుడు దహించినప్పుడు, ఆయన అంగీకారమును సూచించినప్పుడు అతని సంతోషము పొంగి పొరలియుండవచ్చు (లేవీయకాండము 9:22-24).

కొద్ది కాలములోనే అహరోను ఆనందము మహా గొప్ప దుఃఖంగా మారింది. తన పెద్ద బిడ్డలు యిద్దరు చనిపోవడం, వారు యింకను యాజక దుస్తులలో ఉండగనే వారు మోసికొని పోబడి అవమానకరంగా సమాధి చేయబడడం అతని కన్నుల ఎదుటనే

జరిగింది. దేవుని నోటనుండి అతి కఠినమైన హెచ్చరికను అతడు విన్నాడు. ఇదంతయు పాపమువలన జరిగింది. పాపము అహరోను యొక్క ఆనందాన్ని నాశనం చేసింది - అది మన సంతోషాన్ని కూడ నాశనం చేయగలదు. పాపం ఎంత *భయంకరమైనదో* మనం గ్రహించవలసియుంటుంది.

I. పాపము ప్రాణాన్ని నాశనం చేయగలదు (10:1-3).
   A. పాపము నాదాబు, అబీహుల ప్రాణాలను లయపరచింది.
      1. వారు "వేరొక అగ్నిని" అర్పించినప్పుడు, దేవుని సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసింది.
         ఎ. "వేరొక అగ్ని" అంటే నిశ్చయంగా ఏమో మనకు తెలియదు. అది *ఆజ్ఞాపింపబడని* అగ్ని (NIV చూడు). "ఈ అగ్నిని అర్పించకు" అని దేవుడు చెప్పలేదు. దేవుడు తన ఆదేశాలను జారీచేశాడు. వేరొకదానిని నాదాబు, అబీహులు తెచ్చారు.
         బి. నేడు మనం "వేరొక అగ్నిని" అర్పించకుండ జాగ్రత్తపడదాం. "ఇది లేక అది చేయవద్దని ఎక్కడ చెప్పబడిందో చూపు" అని ప్రజలు తరుచుగా అంటారు. "ఏమి చేయమని దేవుడు చెప్పాడు?" అనేది ప్రశ్నయైయుండాలి. తక్కినదంతా "అన్య అగ్నియే."
      2. వారు ఈ అన్య అగ్నిని ఎందుకు అర్పించారో మనకు తెలియదు. వారి ఉద్దేశాలు మంచివే అయ్యుండవచ్చు; ఈ ఉద్వేగపు సందర్భంకోసం వారు ఈ పని చేసియుండవచ్చు. అవిధేయతకు సదుద్దేశములు నష్టపరిహారము చేయలేవు.
   B. పాపము నేడు ప్రాణాలు తీస్తుంది.
      1. మనం కూడా దేవుని ఎదుట యాజకులమే (1 పేతురు 2:5). నాదాబు అబీహులకున్నట్టి పలుకుబడి మనకు కూడ ఉండవచ్చు (మత్తయి 5:13-16). అవిధేయతను శిక్షించకుండ దేవుడు పోనియ్యడు (లేవీయకాండము 10:3).
         ఎ. అదే పాపాలు మన భౌతిక జీవితాన్ని నాశనం చేస్తాయి.
         బి. సమస్త పాపాలు ఆత్మసంబంధమైన మన జీవితాలను నాశనం చేయవచ్చు.
      2. అన్ని విషయాలలో దేవునికి లోబడ తీర్మానించుకుందాం!

II. పాపం హృదయాలను లయపరచవచ్చు (10:4-7).
   A. తన కుమారులు మోసికొనిపోబడుతున్న విపత్కరమైన దృశ్యాన్ని అహరోను గమనిస్తున్నాడని ఊహించు. ఏడ్వను అతడు అనుమతింపబడలేదు. దేవుని కార్యమునకు అతని ఆలోచనగా దాన్ని

ప్రజలు తలంచుతారని. సమాధియొద్దకు పోను అనుమతింపబడలేదు. నియమింపబడిన పని ముగియువరకు అతడు అక్కడే నిలిచిపోవాలి. అతని హృదయము ఎంతగా పగిలిపోయి ఉంటుందో ఆలోచించు!

B. పాపము హృదయాలను పగులగొట్టుతుంది.
    1. పాపులు తాము విత్తినదానినే కోస్తారు.
    2. పాపులు తమ జంటలోని వారి హృదయాలను పగులగొట్టుతారు.
    3. పాపులైన పిల్లలు తమ తల్లిదండ్రుల హృదయాలను పగులగొట్టుతారు.
    4. పాపం చేసిన క్రైస్తవులు సంఘ హృదయాన్ని పగులగొట్టుతారు – దేవుని హృదయం కూడ!

III. పాపం జ్ఞానాన్ని నాశనం చేస్తుంది: జ్ఞానయుక్తమైన నిర్ణయాలు చేసికొనే సామర్థ్యం (10:8–11).

A. 8–11 వచనాలు "మిగిలిన కథ చెప్తుతాయా"?
    1. రెండు భాగాల్లో సమాంతరాలున్నందున అనేకమంది పండితులు అలా అనుకుంటారు.
        ఎ. నాదాబు, అబీహులు చచ్చిపోయారు (2 వ.); మద్యపానం మరణం తేగలదు (9 వ.).
        బి. దేవునిచే ఆజ్ఞపొందిన అగ్ని ఏదో "ఆజ్ఞను పొందని" అగ్ని ఏదో వేరు చేసి తెలుసుకొనడాన్ని నాదాబు అబీహులు తప్పిపోయారు (1 వ.); పరిశుద్ధము, అపవిత్రము అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని మత్తు పదార్థ సేవనం గుర్తించనీయదు (10 వ.).
    2. బహుశా నాదాబు, అబీహులు ఆ ప్రత్యేక దినాన్ని మత్తు పానీయంతో "ఆచరించి" ఉండొచ్చు. అది వాస్తవమో కాదో కాని, మత్తు పానీయం ఒకని తీర్మానాలను బాధిస్తుంది.

B. ఈ దినం:
    1. మనుషుల తీర్మాన శక్తిని పాపం కప్పివేస్తూ ఉంటుంది.
        ఎ. నిదర్శనం: ఏదెను తోట.
        బి. తీర్మానాన్ని భగ్నం చేసే కొన్ని పాపాలు: గర్వము, అహంకారము, నిర్లక్ష్యము.
    2. ప్రధానంగా తప్పు చేయించింది మద్యపానీయమే.
        ఎ. "డ్యూటీలో" ఉన్నప్పుడు యాజకులు త్రాగరాదు. ప్రతి క్రైస్తవుడు యాజకుడే – మరియు మనం ఎల్లప్పుడును "డ్యూటీలోనే" ఉంటాం.
        బి. ఉపదేశించే యాజకుని సామర్థ్యాన్ని త్రాగుడు బాధిస్తుందని

లేఖనం సూచిస్తుంది. నేడు ప్రతి క్రైస్తవుడు యితరులకు ఉపదేశించాలి (మత్తయి 28:18-20), సారాయి లేక మద్యపానం ఉపదేశకులుగా మన ప్రభావాన్ని నాశనం చేస్తుంది. క్రైస్తవుడన్న ప్రతివాడు ఇది లేకుండా ఉండాలి!

ముగింపు

పరిశుద్ధము, అపవిత్రము అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని చూచునట్టు దేవుడు మనకు సహాయము చేయునుగాక. దేవునికి లోబడ తీర్మానించుకొని కీలకమైన తీర్మానాలు చేసికొనే సామర్థ్యాన్ని ఆటంకపరచేదాన్ని మన జీవితాల్లోనుండి తొలిగించెదము గాక. నిజమైన సంతోష జీవితాలను మనం కలిగియుండడానికి యిదే మార్గం!